
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 190 | ఆదివారం 15 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-



తుపాన్లకు శాశ్వత పరిష్కారం చూపాలి!

కోస్తాంధ్రకు తరచూ ముప్పు.. కేంద్రం ప్రత్యేకంగా సహకరించాలి

మురసు తుపానుతో రూ.2,484 కోట్లకు పైగా నష్టం

1.43 లక్షల హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు..

1.86 లక్షల మంది రైతులకు నష్టం

60 ప్రాంతాల్లో కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర ప్రాంతానికి తరచూ తుపాన్ల ముప్పు పొంచి ఉంటున్న నేపథ్యంలో ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేలా శాశ్వత మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల సంభవించిన మురసు తుపాను రాష్ట్రానికి రూ.2,484 కోట్లకు పైగా నష్టం కలిగించిందని కేంద్ర బృందానికి వివరించారు. ఈ విపత్తు కారణంగా 1.43 లక్షల హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, 1.86 లక్షల మంది రైతులు నష్టపోయారని వెల్లడించారు. మురసు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసిన కేంద్ర బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో వర్చువల్‌గా సమావేశమైంది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం రెండు బృందాలుగా విడిపోయి బాపట్ల, - మిగతా3లో

కరవు నివారణకు రూ.30 వేల కోట్లు ఇవ్వండి

- ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని కోరిన సీఎం రేవంత్ రెడ్డి



(అంకుశం, ఢిల్లీ, నవంబర్ 15):

తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్, ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు హాజరు కావాలని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణలో ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న కరవు పరిస్థితులను ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రూ.30 వేల కోట్ల ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానికి వినతులు సమర్పించారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో పాటు ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 ప్రారంభోత్సవానికి హాజరుకావాలని ప్రధాని మోదీని సీఎం ఆహ్వానించారు. ఈ భేటీలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానిని మర్యాదపూర్వకంగా సత్కరించారు. ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించిన సీఎం.. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రూ.30 వేల కోట్ల ఆర్థిక సాయం కోరినట్లు తెలుస్తోంది. వీటితో పాటు రాష్ట్రానికి 1,500 మెగావాట్ల అదనపు విద్యుత్, వ్యవసాయ అవసరాలకు సరిపడా ఎరువులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. వీబీజీ రాంజీ పథకం కింద అదనంగా 50 రోజుల ఉపాధి కల్పించాలని, రాష్ట్రానికి ప్రస్తుతం ఉన్న ఎఫ్ఆర్‌బీఎం రుణ పరిమితిని 3 శాతం నుంచి 3.5 శాతానికి పెంచాలని కోరినట్లు తెలిసింది. ప్రధానితో సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరితో కలిసి పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. కేంద్ర కార్మిక, క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో సమావేశమై డిసెంబర్‌లో తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 ఏర్పాట్లు, నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

తిరుమల వెంకన్న ఫిబ్రవరి నెల దర్శన వసతి కోటా విడుదల

అంకుశం న్యూస్ తిరుమల నవంబర్ 15

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసంఫిబ్రవరి నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నవంబర్ 18న ఆర్జిత సేవ కోటా విడుదలతిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల(సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను నవంబర్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. 21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదల అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి దర్శన కోటా విడుదల

శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.



వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా... వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల... తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

ఏపీలో 59.63 లక్షల మంది అధిక రక్తపోటు

- కొత్తగా 12.23 లక్షల మందికి బీపీ ఉన్నట్లు గుర్తింపు

- కొత్తగా 11.58 లక్షల మందికి షుగర్ వ్యాధి

(అంకుశం, అమరావతి, నవంబర్ 15):

రాష్ట్రంలో బీపీ, మధుమేహశీ రెండు కలిపి ఉన్న వారు 34 లక్షలు ఉన్నారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. అదేవిధంగా 12,768 క్యాన్సర్ కేసుల గుర్తింపు. 14 నెలల్లో 2.86 కోట్ల మందికి పరీక్షలు. ఎన్సీడీ 4.0 సర్వే ఫలితాలను మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్‌కు నివేదించిన అధికారులు. కొత్తగా 12,23,185 మందికి అధిక రక్తపోటు, 11,58,632 మందికి మధుమేహం ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ గుర్తించింది. నోటి క్యాన్సర్ లో 3,339, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు 9,171 వెలుగు చూశాయి. రాష్ట్ర జనాభాలో 18 ఏళ్లు దాటిన వారిలో 2.85 కోట్ల మందికి బీపీ, మధుమేహం, నోటి క్యాన్సర్ పరీక్షలు, 1.46 కోట్ల మంది మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖద్వార పరీక్షలు నిర్వహించారు. ఈ సర్వే ప్రకారం రాష్ట్రంలో మొత్తం బీపీతో ఉన్నవారు 59.63 లక్షలు, మధుమేహంతో ఉన్నవారు 48.95 లక్షల మంది ఉన్నారు. ఈ 1,08,58,000 మందిలో బీపీ, షుగర్ కలిగి ఉన్న వారు రాష్ట్రశీలో 34 లక్షల మంది ఉన్నారు. అలాగే 3,339 నోటి క్యాన్సర్, 5,832 రొమ్ము క్యాన్సర్, 3,597 గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులను గుర్తించారు. సర్వే ఫలితాల నివేదికను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు కుటుంబ సంక్షేమ కమిషనర్, ఎన్‌హెచ్ఎం ఎండీ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, రాష్ట్ర నోడల్ అధికారి శ్యామల సమర్పించారు.



సమాజంలో మార్పు కోసం!

నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ డాక్టర్ పోతుల నాగరాజు.

అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 15 సమాజంలో మార్పు కోసమే నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ ఎన్ డి ఎఫ్ ని ఏర్పాటు చేయడం జరిగిందని సమాజంలో అతడు వర్గాలను రాజకీయంగా పైకి తీసుకురావడానికి సమాన అవకాశాల కోసమే ఫ్రంట్ పని చేస్తుందని డాక్టర్ పోతుల నాగరాజు అన్నారు ఆంధ్రప్రదేశ్ లో సమాజంలో మార్పు కోసం, రాజకీయాలలో విద్యావంతులు పనిచేయడం కోసం, ఉద్యోగ,ఉపాధ్యాయుల ఆత్మగౌరవము కోసం, రిజర్వేషన్ల పరిరక్షణ సమితి (స్రాూ) మరియు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (=జుఖీ)ఆధ్వర్యంలో దీజ, రాజ, రూ, మైనారిటీ, కాపు సామజిక వర్గాల ఐక్యత కోసం నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ (చీణఖీ)ద్వారా జరుగుతుంది అని, ఈ ప్రంట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో జరిగే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ మీజ ఎన్నికల లో పోటీ చేయడం జరుగుతుంది అని డాక్టర్ పోతుల నాగరాజు తెలియచేశారు. ఈరోజు అనంతపురం జిల్లా కేంద్రంలో అంబేద్కర్, ఫూలే విగ్రహలకు పూల మాల వేసి ఫ్రంట్ యొక్క అజెండా ను, కార్యాచరణ ను ఈనెల 29 న విజయవాడ ప్రెస్ క్లబ్ వేదిక గా రాష్ట్ర వ్యాప్తంగా మాతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్న ప్రజాసంఘాలు, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, పెన్షనర్స్, న్యాయవాదుల, ఇతర వృత్తి దారుల, బహుజన విద్యావంతులు, మేధావులు, రచయితలు సోషల్ మీడియా ప్రతినిధులతో రాష్ట్రములో 212 సంఘాల కలయిక తో నేషన్ డెవలప్మెంట్ ఫ్రంట్ (చీణఖీ)పనిచేస్తుంది అని ఫ్రంట్ వ్యవస్థాపకులు డాక్టర్ పోతుల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్రాూ నాయకులు పుల్లయ్య, శ్రీనివాసులు, శివకృష్ణ, హరి, రామకృష్ణ యాదవ్, =జుఖీ నాయకులు నారాయణ నాయక్, చింతన్న, అంజి నేయులు, సురేంద్ర,రాజ, రూ జీూజ నేత సాకే శ్రీ హరి, రాజ,రూ, ఉద్యోగుల నాయకులు జయరాం, చీ+రూ సంఘ నాయకులు



ఉపాధ్యాయ సంఘ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు కుల సంఘ నాయకులు చంద్ర చర్ల హరి యం డి నాగభూషణం రాజేంద్ర ఏపీటీఎఫ్ ప్రభాకర్ కటిక జయరాం జి శ్రీనివాసులు రామకృష్ణ యాదవ్ పెరుగు శివకృష్ణ యాదవ్, కృష్ణ ప్రశాంత్, రుద్రంపేట హరి అనిల్ మధు కె వరప్రసాద్ కుళ్ళాయప్ప ఈశ్వరయ్య ఎన్ రాఘవేంద్ర రావు ఆంజనేయులు లక్ష్మీనారాయణ నాగరాజు రాజా వజీద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

2027 నాటికి చైనాను అధిగమించనున్న భారత్



భారత ఆర్థిక వ్యవస్థ రాబోయే రోజుల్లోనూ తన జోరును కొనసాగించనుందని అంతర్జాతీయ దిగ్గజ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ గోల్డ్మన్ శాక్స్ వెల్లడించింది. 2027 నాటికి భారత్ 7.2 శాతం జీడీపీ వృద్ధి రేటును నమోదు చేసి, పొరుగున ఉన్న చైనా కంటే వేగంగా అభివృద్ధి చెందుతుందని తమ తాజా రీసెర్చ్ నివేదికలో స్పష్టం చేసింది. ప్రధాన వర్ధమాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అగ్రగామిగా నిలవనుందని తెలిపింది. గోల్డ్మన్ శాక్స్ రీసెర్చ్ నివేదిక ప్రకారం, 2027లో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ 2.8 శాతం మేర వృద్ధి చెందే అవకాశం ఉంది. ఇది 2026లో అంచనా వేసిన 2.7 శాతం కంటే స్వల్పంగా ఎక్కువ. ప్రపంచవ్యాప్తంగా కఠిన ఆర్థిక పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ఇంధన ధరలు తగ్గడం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారీ పెట్టుబడులు వస్తుండటం ఆర్థిక రంగానికి ఊతమిస్తాయని నివేదిక పేర్కొంది. గోల్డ్మన్ శాక్స్ ప్రధాన ఆర్థికవేత్త, రీసెర్చ్ విభాగం అధిపతి జాన్ హట్జియస్ ఈ పరిణామాలపై స్పందిస్తూ.. ఇంధన ఖర్చులు, సాంకేతిక రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వాల ద్రవ్య విధానాలు ప్రపంచ వృద్ధికి ప్రధాన చోదకాలుగా మారుతున్నాయని తెలిపారు. 2027లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన, సాధారణ స్థాయి జీడీపీ వృద్ధిని నమోదు చేయవచ్చని ఆయన చెప్పారు. ఈ క్రమంలో భారత్ 7.2 శాతం వృద్ధి సాధిస్తుందని గోల్డ్మన్ శాక్స్ అంచనా వేసింది. మార్కెట్ సాధారణ అంచనా అయిన 6.8 శాతం కంటే ఇది అధికం కావడం గమనార్హం. కాగా, 2026 సంవత్సరానికి భారత్ వృద్ధి రేటును 7.9 శాతంగా అంచనా వేశారు. మరోవైపు చైనా ఆర్థిక వ్యవస్థ 2027లో 4.5 శాతానికే పరిమితం కావచ్చని నివేదిక పేర్కొంది. చైనాలో రియల్ ఎస్టేట్ రంగ సమస్యలు, దేశీయ వినియోగం మందగించినప్పటికీ, ఎగుమతులు ఆ దేశానికి కొంతవరకు అండగా నిలుస్తాయని విశ్లేషించింది. అమెరికా, జపాన్, బ్రిటన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలు మార్కెట్ అంచనాల కంటే మెరుగైన వృద్ధిని నమోదు చేస్తాయని గోల్డ్మన్ శాక్స్ పేర్కొంది. ఏఐ ఎగుమతులకు అంతర్జాతీయంగా ఉన్న బలమైన డిమాండ్ కారణంగా దక్షిణ కొరియా, తైవాన్ దేశాలు బాగా లబ్ధి పొందుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఏఐ రంగంలో పెట్టుబడులు 2026 నాటి 1.1 ట్రిలియన్ డాలర్ల నుంచి 2027 నాటికి ఏకంగా 1.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటాయని నివేదిక అంచనా వేసింది. ప్రధానంగా అమెరికాలో హార్డ్వేర్ రంగంలోనే 500 బిలియన్ డాలర్లకు పైగా వ్యయం పెరగనుంది. ఇది ప్రపంచ జీడీపీ వృద్ధికి 0.4 శాతం మేర దోహదం చేస్తుందని నిపుణులు విశ్లేషించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు తగ్గడం ఆర్థిక కార్యకలాపాలకు కలిసిరానుంది. 2027 చివరి నాటికి బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్కు 78 డాలర్లకు దిగివస్తుందని, ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్జీ) ధరలు కూడా క్రమంగా తగ్గుముఖం పడతాయని గోల్డ్మన్ శాక్స్ కమోడిటీ నిపుణులు అంచనా వేశారు. అయితే, ఐరోపా దేశాలు మాత్రం పెరిగిన ఇంధన ఖర్చుల ప్రభావాన్ని మరికొంత కాలం పాటు ఎదుర్కోవాల్సి ఉంటుందని నివేదిక స్పష్టం చేసింది.

ప్రాజెక్టులకు అనుమతులివ్వండి!

దిల్లీ: తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు ఎదురవుతున్న పర్యావరణ అనుమతుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి పెంచుతోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర బృందం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా పర్యావరణ అనుమతుల విషయంలో కేంద్రం చొరవ చూపి, పెండింగ్లో ఉన్న అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేసింది.

సాగునీటి ప్రాజెక్టులపై చర్చ

సీఎం రేవంత్రెడ్డితో పాటు మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, వాకిటి శ్రీహరి, ఉన్నతాధికారులు ప్రధానితో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులు, వాటికి ఎదురవుతున్న అనుమతుల సమస్యలు, అంతర్రాష్ట్ర జల వివాదాలపై చర్చించారు. పర్యావరణ అనుమతులు అందకపోవడంతో కొన్ని ప్రాజెక్టుల పనులు ముందుకు సాగడం లేదని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు.

తుమ్మిడిహెట్టిపై ప్రత్యేక విజ్ఞప్తి

తుమ్మిడిహెట్టి--ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రాధాన్యతను ప్రధానికి వివరించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టు విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యలను పరిష్కరించేలా చొరవ తీసుకోవాలని ప్రధానిని కోరినట్లు వెల్లడించారు. రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం కుదిరితే ప్రాజెక్టు ముందుకు వెళ్లేందుకు మార్గం సుగమమవుతుందని వివరించారు.



సమ్మక్క--సారక్క బ్యారేజీకి అనుమతులు

సమ్మక్క--సారక్క బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన అనుమతుల అంశాన్ని కూడా ప్రధానితో చర్చించినట్లు ఉత్తమ్ తెలిపారు. పర్యావరణ అనుమతుల ప్రక్రియలో జాప్యం లేకుండా సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి ఎదురవుతున్న జాప్యాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లామన్నారు.

పరిహారం చెల్లించేందుకు సిద్ధం

ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి సంబంధించిన అంశాలపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు మంత్రి వెల్లడించారు. సమ్మక్క--సారక్క బ్యారేజీకి సంబంధించి అవసరమైన పరిహారం ఎంతైనా చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇప్పటికే ఛత్తీస్గఢ్ ప్రభుత్వానికి తెలిపినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సహకరించాలని కోరినట్లు ఉత్తమ్ కుమార్రెడ్డి వివరించారు.

కేంద్ర సహకారంపై రాష్ట్రం ఆశలు

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు ప్రయోజనం చేకూరడంతో పాటు వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తుందని, పెండింగ్ అనుమతుల సమస్యలు పరిష్కారమవుతాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

స్వగ్రామంలో ముగిసిన గిరిబాబు అంత్యక్రియలు..



ప్రముఖ సీనియర్ నటుడు గిరిబాబు (83) అంత్యక్రియలు ముగిశాయి. ప్రకాశం జిల్లాలోని ఆయన స్వగ్రామం రావినూతలలో ఆదివారం (నవంబర్ 15) సాయంత్రం అశ్రునయనాల మధ్య గిరిబాబుకు ఆఖరి వీడ్కోలు పలికారు. హైదరాబాద్లో నవంబర్ 14న తుదిశ్వాస విడిచిన ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు ఒంగోలు సమీపంలోని రావినూతలకు తరలించారు. తన అంతిమ సంస్కారాలు స్వగ్రామంలోనే జరగాలన్న గిరిబాబు చివరి కోరిక, కుటుంబ సభ్యుల నిర్ణయం మేరకు అక్కడే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గిరిబాబు పెద్ద కుమారుడు, ప్రముఖ నటుడు రఘుబాబు అంత్యక్రియల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. గ్రామ శ్మశానవాటికలో బంధుమిత్రులు, గ్రామస్థుల సమక్షంలో శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. తండ్రి చితికి రఘుబాబు నిప్పంటిం చారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి సినీ రంగంలో అగ్ర నటుడిగా ఎదిగి తిరిగి ఊరి మట్టిలోనే కలవడంతో రావినూతల గ్రామంలో తీవ్ర భావోద్వేగాలు అలుముకున్నాయి. స్థానికులు, పరిసర ప్రాంతాల ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి గిరిబాబుకు కన్నీటి నివాళులు అర్పించారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఐదు దశాబ్దాలకు పైగా గిరిబాబు తనదైన ముద్ర వేశారు. సుమారు 600కు పైగా చిత్రాల్లో నటించిన ఆయన విలన్గా, సహాయ నటుడిగా, హాస్య నటుడిగా ఎన్నో వైవిధ్యమైన పాత్రలను పోషించి మెప్పించారు. విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు. ఆయన మృతి పట్ల టాలీవుడ్కు చెందిన పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ గిరిబాబు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఒక గొప్ప నటుడిని కోల్పోవడం తెలుగు చిత్రసీమకు తీరని లోటని సహచర నటులు కొనియాడారు.

బిర్సా ముండా జయంతి, మహారాజ్ సేవాలాల్ జయంతి లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినాలుగా ప్రకటించాలి



బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మూడ్.కేశవ నాయక్ అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 15 : బిర్సా ముండా జయంతి మహారాజు సేవాలాల్ జయంతి లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినములుగా ప్రకటించాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మూడు కేశవ నాయక్, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుగాలి గోపాల్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం భగవాన్ బిర్సా ముండా 151 వ జయంతి (జూన్ జాతీయ గౌరవ దివాస్) సందర్భంగా బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మూడ్, కేశవ నాయక్, మరియు బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుగాలి గోపాల్ నాయక్,బిర్సా ముండా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజనులను,ఏకం చేసి గిరిజనుల హక్కుల కొరకు విరోచితంగా పోరాడిన వీరుడు, గిరిజన ముద్దుబిడ్డ అని కొనియాడారు.బిర్సా ముండా జయంతిని దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన జాతీయ గౌరవ దివాస్ గా ప్రకటించి దేశవ్యాప్తంగా నిర్వహించడం దేశానికి గర్వ కారణం అన్నారు. అలాగే దేశంలో ఉన్న కోట్లాదిమంది గిరిజనులు ను దృష్టిలో ఉంచుకొని, బిర్సా ముండా జయంతిని మరియు శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సెలవుదినంగా, ప్రకటించి భారతదేశంలో ఉన్న గిరిజనులు ఆంధ్ర రాష్ట్రంలో మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల కాక మైదాన ప్రాంతం గిరిజనులకు దృష్టిలో ఉంచుకోవాలని, గిరిజనులకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి ప్రైవేటు,కార్పొరేట్ విద్యాలయాలలో దోపిడి అరికట్టే విధంగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరిగా చర్యలు తీసుకోవాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి మూడ్, కేశవ నాయక్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవిన్నవించారు

కపిలేశ్వరాలయంలో భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నవగ్రహ హోమం

వేదమంత్రాల నడుమ పూర్ణాహుతి, మహాశాంతి అభిషేకం



అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 15 తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న కార్తీక మాస హోమ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ నవగ్రహ హోమం శాస్త్రోక్తంగా, భక్తిభావంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాగశాలలో ఉదయం నవగ్రహ హోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, నవగ్రహ కలశాభిషేకం నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, వైదిక క్రతువులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం సాయంత్రం శ్రీ దక్షిణామూర్తి స్వామివారి కలశస్థాపన, విశేష దీపారాధన నిర్వహించనున్నారు. నవంబరు 16న శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం కార్తీక మాస హోమ మహోత్సవాల్లో భాగంగా నవంబరు 16వ తేదీ సోమవారం శ్రీ దక్షిణామూర్తి స్వామివారి హోమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీమతి కుమారిదేవి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ లలో సర్పంచ్ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 15 ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రారంభమైన గ్రామపంచాయతీ సర్పంచ్ నామినేషన్ల ప్రక్రియ. ఎన్నికల నేపథ్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టిన ధర్మవరం డీఎస్పీ జగన్నాథరాజు. నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్తో పాటు 30 పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్న పోలీసు శాఖ. మూడు రోజుల పాటు కొనసాగనున్న నామినేషన్ల ప్రక్రియ.. తొలిరోజు అభ్యర్థుల నుంచి అంతంత మాత్రంగానే స్పందన.. పలు కేంద్రాల్లో మందకొడిగా ప్రారంభమైన నామినేషన్లు.కాగా ఆదివారం ధర్మవరం మండలం లో సర్పంచ్ స్థానం కోసం 39 మంది నామినేషన్లు వేయగా వార్డు మెంబర్లు 42 దాఖలు అయ్యాయి

ఏపీలో మేయర్, చైర్ పర్సన్ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులు వీరే!

ఆంధ్రప్రదేశ్లో మేయర్, చైర్ పర్సన్ ఎన్నికలకు సంబంధించి బీజేపీ కసరత్తును వేగవంతం చేసింది. బరిలో నిలపబోయే అభ్యర్థుల పేర్లను పార్టీ సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ మేరకు ఎంపిక చేసిన అభ్యర్థుల వివరాలను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అధికారికంగా ప్రకటించారు. పార్టీలో అంతర్గతంగా సుదీర్ఘంగా సాగిన చర్చల అనంతరం ఈ జాబితాను ఖరారు చేశారు. ప్రధానంగా అభ్యర్థుల గెలుపు అవకాశాలు, స్థానికంగా పార్టీ బలం, వివిధ సామాజిక సమీకరణాలను సమగ్రంగా పరిశీలించి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో చారిత్రక ప్రాధాన్యం కలిగిన రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా రేలంగి శ్రీదేవి పేరును బీజేపీ ఖరారు చేసింది.

సర్పంచ్ గా పోటీలో ఉన్నా.. ఆశీర్వదించండి...

ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించిన టీడీ రఘునాథరెడ్డి
వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారం..
చెరువు వాండ్లపల్లి,కొత్తపల్లి,నల్లమాడ ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం...
పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అభ్యర్థి హామీ..
ఆప్యాయంగా పలకరించిన ఓటర్లు.. భారీగా సానుకూల స్పందన...



అంకుశం న్యూస్, నల్లమాడ, నవంబర్:15:నల్లమాడ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచిన టీడీ రఘునాథరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని ప్రతి ఓటరును ఆప్యాయంగా కలుసుకుంటూ తనకు ఒక అవకాశం కల్పించాలని,తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు. ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చెరువు వాండ్లపల్లి, కొత్తపల్లి, నల్లమాడ ఎస్సీ కాలనీలో ఆయన విస్తృతంగా పర్యటించారు.ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పేరుపేరునా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.తాను ఎన్నికల్లో పోటీ చేయడం పదవి కోసం కాదని, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ గ్రామ అభివృద్ధిలో భాగస్వామి కావాలనే ఉద్దేశంతోనే ప్రజాక్షేత్రంలోకి వచ్చానని వివరించారు. సర్పంచ్‌గా తనకు అవకాశం కల్పిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ముఖ్యంగా చెరువు వాండ్లపల్లి,కొత్తపల్లి గ్రామాల పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో రహదారులు,పారిశుద్ధ్యం, తాగునీరు తదితర ప్రజా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానన్నారు. ప్రజలు తనపై ఉంచే నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ప్రతి ఒక్కరి అభిప్రాయానికి విలువనిస్తూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా, టీడీ రఘునాథరెడ్డి కుటుంబానికి నల్లమాడ ప్రజలతో కొన్ని దశాబ్దాలుగా సత్సంబంధాలు ఉండటంతో ప్రచారంలో పలువురు ఓటర్లు ఆప్యాయంగా పలకరించారు.ఆయన కుటుంబం గత ఎనిమిదేళ్లుగా సుమారు రూ.30 లక్షలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజలకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న విషయాన్ని పలువురు గుర్తుచేసుకున్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కుటుంబం నుంచి అభ్యర్థిగా రావడం పట్ల కొందరు సానుకూలంగా స్పందించారు. ప్రచార సమయంలో తమ మద్దతు ఉంటుందని, ఓటు వేస్తామని పలువురు భరోసా ఇచ్చారు..ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సమయంలో అండగా నిలవడం తనకు ఎంతో ముఖ్యమని టీడీ రఘునాథరెడ్డి పేర్కొన్నారు. తనను నమ్మి ఎన్నికల బరిలోకి దిగేలా ప్రోత్సహించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని, సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే నల్లమాడ పంచాయతీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో పంచాయతీ పరిధిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాప్తాడు పీఠంపై చతుర్ముఖ పోరు..

-టీడీపీ మద్దతుదారులు ముగ్గురు.. వైసీపీ మద్దతుదారు ఒకరు
-విజయం వైపు తమదేనంటూ అందరి ధీమా
-ఓటరు నాడి ఎటువైపో తెలియని పరిస్థితిలి
-గెలుపును శాసించనున్న ఆయా సామాజిక వర్గాల ఓటర్లు.







? రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 15 ఏపీలో పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో రాజకీయంగా అత్యంత కీలకమైన నియోజకవర్గ కేంద్రం రాప్తాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పీఠం కోసం పోరు రసవత్తరంగా మారింది. తొలి విడతలోనే రాప్తాడు మండల పంచాయతీలకు పోలింగ్ జరగనుండటంతో, ఇక్కడ రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఒకే పార్టీకి చెందిన ముగ్గురు సీనియర్ నాయకుల సతీమణులు బరిలో నిలవగా, మరోవైపు వైసీపీ మద్దతుదారు ఒకరు పోటీకి దిగడంతో ఇక్కడ చతుర్ముఖ పోటీ నెలకొంది. ? ఓటరు నాడి ఎటువైపో తెలియని పరిస్థితి టీడీపీకి చెందిన ముగ్గురు బలమైన కేడర్ కుటుంబ సభ్యులు పోటీలో నిలవడం ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సొంత పార్టీలో మద్దతుదారులే ముగ్గురు అభ్యర్థులు తలపడుతుండటంతో పార్టీ క్యాడర్, సానుభూతిపరుల ఓట్లు ఎటువైపు చీలుతాయన్న సస్పెన్స్ నెలకొంది. మూడు గ్రామాల ఓటరు నాడి ఎటువైపు వెళుతుందో తెలియని పరిస్థితి. తమ బలమే తమను గెలిపిస్తుందని టీడీపీ నేతల సతీమణులు ధీమా వ్యక్తం చేస్తుండగా...ఈ అంతర్గత పోటీ తమకు కలిసొస్తుందని వైసీపీ మద్దతుదారు ధీమాతో ఉన్నట్లు కనిపిస్తోంది. ? గెలుపును శాసించనున్న ఆయా సామాజిక వర్గాల ఓటర్లు. మూడు గ్రామాల్లో పోటీలో నిలిచిన ఆయా సామాజిక వర్గాల ఓటర్లు ఎటువైపు మొగ్గు చూపుతారో అంతుపట్టడం లేదు. రాప్తాడు పంచాయతీ పరిధిలో మొత్తం 6500 ఓట్లు ఉండగా, ప్రాంతాల వారీగా ఓటర్ల లెక్కలు అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ?రాప్తాడు, మైనారిటీ కాలనీలో దాదాపు 5050 ఓట్లు ఉండగా రామనేపల్లిలో దాదాపు ? 740 ఓట్లు, ?గంగలకుంట 710 ఓట్లు ఉన్నాయి. ?అత్యధిక ఓట్లు ఉన్న రాప్తాడుతోపాటు, అభ్యర్థుల గెలుపోటములను తారుమారు చేసే సత్తా ఉన్న రామనేపల్లి, గంగలకుంట, మైనారిటీ కాలనీ ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు నలుగురు అభ్యర్థులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ప్రచారం హోరెత్తుతుండగా, ఎవరి ఓటు ఎటువైపో తెలియని ఈ ఉత్కంఠభరిత సమరంలో అంతిమ విజయం ఎవరిని వరిస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.ల

గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బిర్సా ముండా

అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 15 గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బిర్సా ముండా ఆయన స్ఫూర్తితో ఆయన చేసిన సేవలు మనందరం గుర్తుంచుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మేడిద శ్రీనివాసరావు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీ హక్కుల పోరాట వీరుడు మహానేత బిర్సా ముండా జయంతి వేడుకలను అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి (డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్) మేడిద శ్రీనివాసరావు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?ఈ సందర్భంగా మేడిద శ్రీనివాసరావు మాట్లాడుతూ... బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి, ఆదివాసీ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బిర్సా ముండా అని కొనియాడారు. తన ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం. అనిల్ కుమార్,జూనియర్ అసిస్టెంట్లు డి. ప్రవంతి,జూనియర్ అసిస్టెంట్, పి. లోకేష్, ఎం. గోపి పి. హిమసాగర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సతీష్, కోఆర్డినేటర్ బలరాముడు, ఆఫీస్ డ్రైవర్ వై. మంజు, అటెండర్లు బి. భాగ్యమ్మ, టి. కేశవయ్య, నైట్ వాచ్మెన్ హెచ్. వెంకటేశ్వర్లు తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొనిబిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పించారు.



ఉరవకొండ కేజీబీవీలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 15 : ఉరవకొండ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలను రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో కలిపి 260 మంది విద్యార్థినులు చురుకుగా పాల్గొన్నారు. బాల్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థినులు ప్రదర్శించిన బాల్యంపై స్కిట్ అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పిల్లలకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా నేటి సమాజంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాలికా విద్య ఆవశ్యకత, చట్టాలపై రెడ్స్ ఎన్జీవో ప్రతినిధులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా రెడ్స్ ఎన్జీవో ప్రతినిధులు మాట్లాడుతూ – ప్రతి బిడ్డకు చదువుకునే హక్కు ఉందని, బాల్యాన్ని కాపాడుకోవడం ద్వారానే బంగారు భవిష్యత్తు నిర్మించవచ్చని తెలిపారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, రెడ్స్ ఎన్జీవో సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన కేంద్రాలను పరిశీలించిన ..

అడిషనల్ ఎస్పీ అంకిత సురానా ఐపీఎస్



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 15. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ధర్మవరం సబ్ డివిజన్ పరిధిలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఆదివారం అడిషనల్ ఎస్పీ శ్రీమతి అంకిత సురానా, ఐపీఎస్ గారు ముదిగుబ్బ, బత్తలపల్లి మండలాల్లోని నామినేషన్ కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నామినేషన్ల సమయంలో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, వాగ్వాదాలు, ఘర్షణలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాలకు వచ్చే అభ్యర్థులు, ప్రతిపాదకులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని, కేంద్రాల వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా జిల్లా ఎస్పీ గారి పర్యవేక్షణలో పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపడుతోంది. అడిషనల్ ఎస్పీ గారు వెంట, డిఎస్పి లు రవిబాబు శ్రీనివాసులు సిఐఎస్ఐలు ఉన్నారు.

దాతృత్వం చాటుకున్న ఆర్. నారాయణప్ప



సిద్ధరాంపురం జడ్పీ పాఠశాలకు క్రీడల దుస్తులకు రూ.10,000 వితరణ బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ నవంబర్ 15మండల పరిధిలోని సిద్ధరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలవిద్యార్థుల క్రీడాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో సిద్ధరాంపురానికి చెందిన దాత ఆర్. నారాయణప్ప రూ.10,000 విలువైన 30 జతల క్రీడా దుస్తుల కోసం వితరన చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ తెలిపారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ, అవసరమైన క్రీడా దుస్తులను అందించిన దాత ఆర్. నారాయణప్పకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర ప్రసాద్, పీడీ గట్టు నాగరాజు, కోటప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మద్దతు సర్పంచి అభ్యర్థినిగా జూటూరు భాగ్యమ్మ



రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 15 మండల కేంద్రం రాప్తాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థినిగా వైసిపి మద్దతుతో గ్రామానికి చెందిన జూటూరు భాగ్యమ్మ ఆదివారం నామినేషన్ కేంద్రంలో రిటర్నింగ్ అధికారి వరలక్ష్మి సమక్షంలో నామినేషన్ వేశారు. భాగ్యమ్మ మాట్లాడుతూ తన భర్త జూటూరు శేఖర్ వ్యవసాయం చేసుకుంటూనే కుటుంబాన్ని పోషిస్తూ వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ కార్యకర్తగా మండల కన్వీనర్ గా బాధ్యతలను నిర్వహించారన్నారు. అదేవిధంగా బీసీ సెల్ మండల కార్యదర్శిగా కూడా పనిచేశారన్నారు. వైసిపి అధికారంలో ఉన్న సమయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరయ్యేలా చర్యలు చేపట్టారని, మండలంలోని ప్రతి గ్రామంలోనూ వివాదరహితంగా ఉన్నాడన్నారు. వైసిపి మద్దతు రాప్తాడు సర్పంచ్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న తనకు పంచాయితీకి చెందిన ప్రతి ఓటరు తనకు ఓటు వేసి గెలిపించాలని జూటూరు భాగ్యమ్మ కోరారు. ఆమెతోపాటు మాజీ వైసిపి రామాంజనేయులు, గంజి అభిలాష్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

25వ డివిజన్ కార్పొరేటర్ సోనియా.ఆర్ భర్త తాడిమర్రి నాగేంద్ర ను ఘనంగా సన్మానం చేసి అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి....



అంకుశం న్యూస్, అనంతపురం, నవంబర్ : 15 మున్సిపల్ ఎన్నికల్లో 25వ డివిజన్ కార్పొరేటర్‌గా విజయం సాధించిన సందర్భంగా, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నందు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఘనంగా సన్మానం చేసి అభినందించడం తో టిసి. నాగేంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రేమ, ఆప్యాయత, ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ.గౌరవం మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేయడానికి నాలో స్ఫూర్తిని నింపింది. మీ మార్గదర్శకత్వం, సహకారంతో 25 వ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాము అని 25వ డివిజన్. సోనియా. ఆర్ తాడిమర్రి నాగేంద్ర తెలిపారు.

అయ్యప్పస్వామి సేవలో మరూరు గోపాల్ దంపతులు

100 మంది మాలధారులకు ఘనంగా అన్నదానం





?రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 15 అయ్యప్పస్వామి మాలధారులకు అన్నదానం చేయడం మహా పుణ్యకార్యమని టీడీపీ సీనియర్ నాయకుడు, మరూరు సొసైటీ అధ్యక్షుడు గోనుగుంట్ల గోపాల్, మాజీ ఎంపీటీసీ లక్ష్మీదేవి దంపతులు పేర్కొన్నారు. ఆదివారం మరూరు గ్రామంలో వారు తమ ఆధ్యాత్మిక భక్తిభావాన్ని చాటుకుంటూ, మాలధారులకు ప్రత్యేక శబరిమల యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు 60 మంది అయ్యప్ప మాలధారులు కాలినడకన రాప్తాడు మండలం మరూరు గ్రామానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న గోనుగుంట్ల గోపాల్ దంపతులు వారికి సాదర స్వాగతం పలికారు. కాలినడకన వచ్చిన 60 మంది స్వాములతో పాటు, మరూరు గ్రామానికి చెందిన మరో 40 మంది అయ్యప్ప మాలధారులకు భక్తిశ్రద్ధలతో భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. ?ఈ సందర్భంగా గోపాల్ దంపతులు స్వాములకు స్వయంగా వడ్డించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. కఠిన దీక్షతో కాలినడకన యాత్ర చేస్తున్న స్వాములకు సేవ చేసే భాగ్యం కలగడం తమ అదృష్టమని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 100మంది తక్కెళ్ల సూరి, కేశవ, వెంకటేశ్, భగవంతు, శేషయ్య, లింగమనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

హర్ష, మహేష్ అర్ధ సెంచరీలతో పిడి ఎడ్యుకేషన్ జట్టు విజయం

ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్
159 పరుగుల తేడాతో భారీ
విజయం అనంతపురం పిడి ఎడ్యుకేషన్ జట్టు







అంకుశం స్పోర్ట్స్, అనంతపురం, నవంబర్ 15: ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్-2026లో భాగంగా ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీటీ క్రీడా మైదానంలో ఆదివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో అనంతపురం పిడి ఎడ్యుకేషన్ జట్టు ఘనవిజయం సాధించింది. వి.బి.జి. రాంజీ ఎలెవన్ జట్టుపై 159 పరుగుల భారీ తేడాతో విజయం నమోదు చేసి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 251 పరుగుల భారీ స్కోరు సాధించింది. హర్ష, మహేష్ అర్ధ సెంచరీలతో ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డారు. పరుగులు చేయగా, మహేష్ 29 బంతుల్లో 2 సిక్సర్లు, 6 ఫోర్లతో 53 పరుగులు సాధించాడు. వీరితో పాటు హుస్సేన్ 31, మద్దిలేటి 27, జగదీష్ 20, అంజి 18, పరమేశ్ 15 పరుగులతో రాణించారు. అనంతరం 252 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన వి.బి.జి. రాంజీ ఎలెవన్ జట్టు 17.3 ఓవర్లలో 92 పరుగులకే ఆలౌట్ అయింది. సంజీవ 15 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ బౌలర్ కుల్లాయి 4 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి పతనాన్ని శాసించాడు. మద్దిలేటి 2 వికెట్లు తీయగా, హర్ష, హుస్సేన్ చెరో వికెట్ సాధించారు. దీంతో ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ జట్టు 159 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసుకుని టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. మ్యాచ్ హైలైట్స్:హర్ష -- 51 పరుగులు (18 బంతులు) మహేష్ -- 53 పరుగులు (29 బంతులు) కుల్లాయి -- 4 వికెట్లు ఫ్రెండ్లీ ఎడ్యుకేషన్ -- 159 పరుగుల భారీ విజయం వచ్చేవారం శని ఆదివారం ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నమెంట్ మళ్లీ ప్రారంభమవుతుందని ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నమెంట్ కేవలం సెలవు దినాల్లో మాత్రమే నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు తెలిపారు

మంగళగిరి లైబ్రరీ ఆధునిక ఆదర్శసంస్థ

: సీఈఓ చంద్రశేఖర్



అంకుశం న్యూస్ గుంటూరు, నవంబర్ 15 : ఆధునిక సాంకేతిక వసతులతో మంగళగిరి శాఖా గ్రంథాలయం మోడ్రన్ ఇన్స్టిట్యూట్ లాగా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెడిసినల్, ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డుముఖ్యకార్య నిర్వాహణాధికారి (సిఈఓ) ఆవుల చంద్రశేఖర్ అన్నారు. మంగళగిరి శాఖా గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు ఆదివారం పుస్తక ప్రదర్శన, పుస్తక పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వివిధ పుస్తకాలను ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యత, విశిష్టతలను వివరించారు. పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు, సమాజంలో పఠనాసక్తిని అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ రాష్ట్ర ఔషధ, సుగంధ మొక్కల బోర్డు ముఖ్యకార్యనిర్వహణాధికారి (సీఈఓ) ఆవుల చంద్రశేఖర్ విచ్చేశారు. ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డా. నరేంద్ర కుమార్, జాగర్లమూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శాఖా గ్రంథాలయ అధికారి మల్లంపాటి సీతారామయ్య అధ్యక్షత వహించారు. గ్రంథాలయ సిబ్బంది ఎన్. ఆరోగ్యం, కృష్ణ, సుబ్బారావు, అబ్దుల్ అహ్మద్ కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మెడిసినల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్ బోర్డు సిఇఓ చంద్రశేఖర్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం సిఈవో ఆవుల తనదైన శైలిలో మాట్లాడి ఆకట్టుకున్నారు. ఏపీ విద్య, ఐటి శాఖల మంత్రి లోకేశ్ నిర్మించిన మోడల్ లైబ్రరీ మోడరన్ టెక్నాలజీతో ఉందని కొనియాడారు. .

చేనేత ప్రతిభ కు జాతీయమహాసభల అవార్డు అందుకున్న ధర్మవరం డిజైనర్ నాగరాజు



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 15 స్వకుల సాలి చేనేత కులమునకు సంబంధించినటువంటి 14వ జాతీయ మహాసభలు, తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు నందు మూడు రోజులు పాటు ఎంతో ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమము ముగింపు సమావేశంలో, చేనేత పరిశ్రమ నందు ఎంతో ఉన్నత శిఖరాలు అందుకున్న ధర్మవరం పట్టణానికి చెందిన జూజారే నాగరాజుకు జాతీయస్థాయిలో "స్వకులశాలి భూషణ్" అను జాతీయ స్థాయి అవార్డును తెలంగాణ రాష్ట్ర వీ గారైన శ్రీమతి ణఖ అరుణ, కాంబ్లె బాలాజీ, జూజారే నాగేష్, మొదలగువారు ఈ సమావేశము నందు ప్రకటించినారు. ఈ సమావేశము మొదటిరోజు, స్వకుల శాలియుల శోభాయాత్ర ఎంతో ఘనంగా జరిగింది. ఈ శోభాయాత్ర నందు జిహేశ్వేశ్వర స్వామి పటముతో పాటు ఒక చేనేత మగ్గమును ఏర్పాటు చేసుకొని హైదరాబాదు నగర ప్రధాన పురవీదుల గుండా, ఒక చేనేత మగ్గమును ఏర్పాటు చేసుకొని, మగ్గం నందు పట్టు శాల వాలను తయారు చేస్తూ ధర్మవరం చేనేతను మరొక్కసారి జాతీయస్థాయిలో తీసుకుని వెళ్లారు. చేనేత నందు ధర్మవరం పట్టణమునకు ఏంతో గుర్తింపు తెస్తున్న డిజైనర్ జూజారే నాగరాజుకు ధర్మవరంలోని చేనేత కార్మికులు ఎంతో అభినందించారు.

ఉరవకొండలో 59వ గ్రంథాలయ వారోత్సవాలలో-పుస్తక ప్రదర్శన



అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 15 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర గ్రంథాలయ శాఖ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఉరవకొండలోని గ్రంథాలయం నందు ఆదివారం 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తలయ అధికారి ప్రతాపరెడ్డి తెలిపారు. చినిగిన చొక్కా అయినా తొడుక్కో ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాటతో పుస్తకం విలువను పుస్తకం ఆవశ్యకతను గురించి తెలుపుతూ పుస్తక ము ఒక మంచి నేస్తం అని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని సూచించారు. నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకం,అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ఈ పుస్తక ప్రదర్శనలో స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన పుస్తకాలు, విజ్ఞానానికి వినోదానికి సంబంధించిన పుస్తకాలు , ఆధ్యాత్మిక పుస్తకాలు, కవితలు- కథల పుస్తకాలు, ప్రదర్శించారు. విద్యార్థులు గ్రంథాలయాలు వినియోగించుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, గ్రంథాలయ పాఠకులు భీమన్న, సురేష్, ధనరాజు, కుమార్, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థిగా సాకే సరోజమ్మ



రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 15 మండల కేంద్రం రాప్తాడు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా టిడిపి సీనియర్ నాయకుడు సాకే జయరాముడు సతీమణి సాకే సరోజమ్మ ఆదివారం అంగరంగ వైభవంగా నామినేషన్ వేశారు. దాదాపు 250 మంది జన సమీకరణతో గ్రామంలోని శ్రీ నీలకంఠేశ్వరస్వామికి పూజలు చేసిన అనంతరం గ్రామంలో ర్యాలీతో నామినేషన్ కేంద్రం వరకు వెళ్లారు. అక్కడ తన బావ, మాజీ మండల కన్వీనర్ సాకే నారాయణస్వామితో కలిసి రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. సాకే సరోజమ్మ మాట్లాడుతూ ?టీడీపీ ఆవిర్భావం నుంచీ తమ కుటుంబం ఆ పార్టీకి అత్యంత విధేయులుగా ఉంటూ వస్తోందన్నారు. తన బావ, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి గతంలో రాప్తాడు మండల టీడీపీ కన్వీనర్‌గా, అక్క సాకే లక్ష్మీదేవి మండల ఉపాధ్యక్షురాలిగా సేవలందించి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ?తన భర్త టీడీపీకి అనేక సేవలు చేశారని అందుకు తాను సర్పంచ్ గా గెలిచేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 15 కార్తీకమాసం సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తిరుమలలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. తన శ్రేయోభిలాషులతో కలిసి తిరుమల చేరుకున్న ఎమ్మెల్యే స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. కార్తీకమాసంలో శ్రీవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా, అదృష్టంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పేర్కొన్నారు. స్వామివారి దివ్య ఆశీస్సులతో అనంతపురం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

సాయినగర్ ఏడవ క్రాస్ లో డ్రైనేజీ సమస్యలతో స్థానికుల ఇబ్బందులు

అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని స్థానికుల ఆవేదన



అంకుశం న్యూస్, అనంతపురం, నవంబర్: 15: అనంతపురం సాయినగర్ ఏడవ క్రాస్ లో డ్రైనేజీ నీళ్లు పొంగిపొర్లుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. మురుగునీరు రోడ్లపైకి, ఇండ్లలోకి చేరడంతో పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ నీరు నిలిచిపోవడంతో దుర్వాసన వస్తుందని, ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్య పై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పరిటాల శ్రీరామ్ ని మడకశిర శాసనసభ్యులు శ్రీ.ఎం.ఎస్.రాజు నేతృత్వంలో ఘనంగా సన్మానించారు...



అంకుశం న్యూస్, మడకశిర, నవంబర్ :15 శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లాలో గెలుపొందిన తెలుగుదేశం పార్టీ జడ్పిటిసిలతోపాటు కదిరి నియోజకవర్గం, నల్లచెరువు జెడ్పీటీసీగా గెలుపొందిన పరిటాల శ్రీరామ్ ని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు, మడకశిర శాసనసభ్యులు శ్రీ.ఎం.ఎస్.రాజు నేతృత్వంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ ని, ఇతర జడ్పిటిసిలను పూలమాలలు,శాలువాలతో సత్కరించి పూలబొకేలు అందజేసి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాలో పార్టీని అత్యంత క్రమశిక్షణతో ముందుకు నడిపించడంతో పాటు కూటమి అభ్యర్థుల గెలుపులో కీలకపాత్ర పోషించిన ఎం.ఎస్.రాజు గారిని కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

రాజమండ్రి మేయర్ స్థానానికి రెండో రోజు 2 నామినేషన్లులి

వార్డు సభ్యుల స్థానాలకు 79 నామినేషన్లు దాఖలు
రెండు రోజుల్లో మొత్తం 100 నామినేషన్లు

అంకుశం న్యూస్ రాజమండ్రి నవంబర్ 15 రాజమండ్రి మేయర్ స్థానానికి రెండు నామినేషన్లు వేయడం జరిగిందనిరాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నగరంలో ఎన్నికల నిర్వహణ, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ అత్యంత పకడ్బందీగా కొనసాగుతోందని కమిషనర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో తెలిపారు. రెండో రోజు (ఆదివారం) మేయర్ స్థానానికి 2 నామినేషన్లు దాఖలు కాగా 72 డివిజన్లకు సంబంధించి వార్డు సభ్యుల స్థానాలకు 79 నామినేషన్ లు దాఖలు అయినట్లు వెల్లడించారు. తొలిరోజు శనివారం దాఖలైన 19 నామినేషన్లతో కలిపి రెండు రోజుల్లో మొత్తం 100 నమోదైనట్లు తెలిపారు. పార్టీల వారీగా రెండో రోజు దాఖలైన నామినేషన్లు టీడీపీ నుండి 14, వైఎస్సార్ సీపీ నుండి 22, జనసేన నుండి 10, బీజేపీ నుండి 2, బీఎస్పీ నుండి 3, సీపీఐ నుండి 1, సీపీఎం నుండి 1, ఇతర పార్టీలు 2, స్వతంత్ర అభ్యర్థులు 26